# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 222 | శుక్రవారం 03-01-2025 | పేజీలు : 8 | వెల-6






# ఏపీ కేబినెట్ నిర్ణయాలు ఇవే..!

**అమరావతిలో రెండు ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణం**

**మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కు ఆమోదం**

**భవనాలు, లేఅవుట్ల అనుమతుల బాధ్యత మున్సిపాలిటీలకు అప్పగింత**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర?యాలకు ఆమోదం లభించింది. రాజధాని అమరావతిలో రెండు ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణంతో పాటు రూ. 2,733 కోట్లతో చేపట్టనున్న పనులకు కేబినెట్ ఓకే చెప్పింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర?యించిన రెండు పనులకు కూడా ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది. దీంతో భవనాలు, లేఅవుట్ల అనుమతుల జారీ బాధ్యత మున్సిపాలిటీలకు కట్టబెట్టినట్లైంది.

-మిగతా 2లో

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఏపీ జేఏసీ యూనియన్ నాయకులు

**సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో కలిసిన జేఏసీ నాయకులు**

**డైరీని అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పిన నాయకులు**

**మంత్రితో వివిధ సమస్యలపై చర్చించిన జేఏసీ నాయకులు**




ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఏపీ జేఏసీ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయం రెండో బ్లాక్ మొదటి ఫ్లోర్‌లోని మంత్రి ఛాంబర్‌లో జేఏసీ నాయకులు మంత్రిని కలిశారు. ఆయనకు పుష్పగుఛరే, నూతన సంవత్సర డైరీని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



## విజయవాడ బుక్ ఫెస్టివల్ లో పవన్

**కోరుకున్న చదువు పుస్తకాల్లో లేక చదువు ఆపేశానన్న పవన్ కల్యాణ్**

**రవీంద్రనాథ్ ఠాగూర్ బాటలో ముందుకు సాగానన్న డిప్యూటీ సీఎం**

**కోటి రూపాయలైనా ఇస్తా... పుస్తకం ఇవ్వాలంటే మాత్రం ఆలోచిస్తానని వ్యాఖ్య**

నేను కోరుకున్న చదువు పుస్తకాల్లో కానీ... క్లాస్‌రూంలో కానీ లేదని, అందుకే ఇంటర్‌తో చదువు ఆపేశానని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ బుక్ ఫెస్టివెల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీ రావు సాహిత్య వేదికపై ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.

పుస్తకాలు ఉంటే ఇక ఉపాధ్యాయుల అవసరం కూడా ఉండదనిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇంటర్‌తోనే చదువు ఆపేశానని... కానీ పుస్తకాలను చదవడం మాత్రం ఆపలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. తాను చదువుకోలేకనో లేక మార్కులు తెచ్చుకోలేకనో చదువు ఆపలేదన్నారు. బాగా చదివేవాడినని.. కానీ తాను కోరుకున్న చదువు పుస్తకాల్లో లేదన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా స్కూల్‌కు వెళ్లకుండానే ఇంటివద్ద నేర్చుకున్నాడని పుస్తకాల్లో చదివినట్లు చెప్పారు. ఆయన ప్రేరణతో అదే బాటలో ముందుకు సాగానన్నారు.

-మిగతా 2లో

## ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ




**నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి.. అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్**

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ చేరుకుంటారని తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం.

-మిగతా 2లో

## నిర్మల్‌లో బీజేపీకి షాక్... బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నేత

**బీఆర్ఎస్‌లో చేరిన నిర్మల్ నియోజకవర్గ సీనియర్ నేత మహేశ్ రెడ్డి**

**కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న మహేశ్ రెడ్డి**

**నిర్మల్‌లో పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని హామీ**




తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో బీజేపీకి షాక్ తగిలింది. నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నేత పీవీ మహేశ్ రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని

-మిగతా 2లో

## రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు.

**సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర?యం**

**ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ**

**రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర?యం**




రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది.



## ఏపీలో దారుణం...

## భర్తను హత్య చేసిన భార్య

బాపట్ల జిల్లాలో కిరాతకం జరిగింది. భార్యాభర్తల మధ్య ఘర్షణ జరగ్గా.. భర్తను భార్య చంపేసింది. నిజాంపట్నం గోకర్ణమఠంకు చెందిన అమరేంద్రకు అరుణతో 12 ఏళ్ల కిందట వివాహమైంది.

మద్యానికి బానిసైన అమరేంద్ర భార్యతో తరచూ గొడవపడేవారు.

మంగళవారం రాత్రి మరోసారి గొడవ జరగ్గా భర్తను తలపై కొట్టిన భార్య తాడును గొంతుకు బిగించి నడిరోడ్డుపై చంపేసింది.

గ్రామస్థుల ఫిర్యాదుతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

2లో

## బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు..

**అసభ్యకరమైన పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా.. అంటూ సీరియస్**

**ఇలాంటి వారిని క్షమించడానిక ి వీల్లేదని తేల్చిచెప్పిన జడ్జి**

**సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంపై అనంతపురంలో బోరుగడ్డపై కేసు**

2లో



# కాకాణికి అభినందనల వెల్లువ"




**నెల్లూరు జిల్లా:పల్లె వెలుగు జనవరి :02-01-2025**
ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మంత్రి డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి జనవరి 2వ తేదీన నెల్లూరుకు చేరుకోవడంతో, జిల్లా నలుమూలల నుండి పలువురు విచ్చేసి, ఆయనకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

జనవరి 2వ తేదీ మధ్యాహ్నం కాకాణి నెల్లూరుకు చేరుకున్నారన్న వార్త తెలియగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల రాకతో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

తనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేసిన కాకాణి.

2025 సంవత్సరంలో జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని, మరలా తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా అందరం శ్రమించాలని పిలుపునిచ్చారు.



# ఫసల్ బీమా యోజన రూ.10వేలకు పెంపు



**జిల్లాలో 2.30 లక్షల మంది రైతులకు లబ్ధి**
**రూ.1350కే డీఏపీ బస్తా**
**యూనిక్ నెంబరుతో గుర్తింపు కార్డులు**

**నరసన్నపేట, జనవరి 2** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. అన్నదాతకు అండగా ఉండేలా.. కేంద్రమంత్రి మండలి పలు నిర?యాలకు ఆమోదం తెలిపింది. రైతులకు వరాల జల్లు కురిపించింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఏటాకు రైతులకు అందిస్తున్న సాయాన్ని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచింది. 2019 నుంచి కేంద్ర ప్రభుత్వం ఏటా రైతులకు మూడు విడతల్లో రైతులకు రూ.6వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తోంది. కేంద్రమంత్రి మండలి ఆమోదం మేరకు ఇక వచ్చే ఏప్రిల్ నుంచి నాలుగు విడతల్లో రూ.2,500 చొప్పున రైతుల ఖాతాల్లో మొత్తం రూ.10వేలు జమ చేయనున్నారు. జిల్లాలో 2.30 లక్షల మంది రైతులకు లబ్ధి కలుగునుంది. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ సాయం కూడా అదనంగా అందనుంది. అలాగే డీఏపీపై సబ్సిడీకి అదనంగా రూ.2,625కోట్లు వన్‌టైం స్పెషల్ ప్యాకేజీకి కేంద్రమంత్రి మండలి ఆమోదించింది. ఇకపై 50 కిలోల బస్తా రూ.1,350 లభిస్తుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రైతులకు గుర్తింపు కార్డులు :**

సొంత భూమి కలిగిన రైతులకు ప్రభుత్వం యూనిక్ నెంబర్‌తో గుర్తింపు కార్డులు అందజేయనుంది. ఈ కార్డుల ద్వారా సంక్షేమ పథకాలు, రాయితీలు పారదర్శకంగా అమలు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రైతు పేరుమీద ఉన్న భూమి, పంటల వివరాలను అగ్రిస్టాక్ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేస్తారు. ఇప్పటివరకు ఒక రైతుకు వేర్వేరు ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉంటే రకరకాల ఖాతా నంబర్లుతో ఉంటాయి. రైతు గుర్తింపు కార్డు ప్రక్రియ పూర్తి చేస్తే యూనిక్ ఐడీ నంబరు ఒకటే ఉంటుంది. ఒక రైతు పేరున ఎక్కెడెక్కడ భూములు ఉన్నాయో గుర్తింపు కార్డు నంబరు సాయంతో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ఈనెల మూడో వారం నుంచి ఈ పక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రైతుసేవా కేంద్రాలకు రైతులు స్వయంగా వెళ్లి అగ్రిస్టాక్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. ఈ-కేవైసీ చేసిన అనంతరం ఎన్ని ఎకరాలు ఉంది? ఏయే పంటలు సాగు చేస్తున్నారు? వంటి సమాచారం ఇవ్వాలి. ఈ సమయంలో ఆధార్‌తో లింకైన ఫోన్ రైతు వద్ద ఉండాలి. అన్ని వివరాలు నమోదు చేసిన తరువాత ఫోన్‌కి ఓటీపీ నంబరు వస్తుంది. దీనిని రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జికి చెబితే.. రైతుకు ఒక యూనిక్ ఐడీనంబరుతో గుర్తింపు కార్డు అందజేస్తారు. ఈ కార్డు పలు ప్రభుత్వ పథకాలు, రాయితీలు, నష్ట పరిహారం పొందేందుకు దోహదపడుతుంది.

**హర్షణీయం..**

మోదీ సర్కార్ రైతులకు పీఎం ఫసల్‌బీమా యోజనపథకం ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం రూ.6వేలు నుంచి రూ.10వేలకు పెంచడం హార్షణీయం. గతంలో కంటే వ్యవసాయ పెట్టుబడులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సాయం పెంచడం ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

**- బైరి తవిటయ్య, రైతు, తామరాపల్లి**

**పెట్టుబడులు తగ్గుతాయి**

డీఏపీ ధరలు తగ్గడంతో ఎకరా సాగుకు రూ.2వేలు వరకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. యూనిక్ నెంబరుతో గుర్తింపు కార్డులు జారీ చేస్తే.. చిన్న సన్నకారుల రైతులకు ఎంతో సహకారం లభిస్తుంది.

## బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు..

వైసీపీ నేత, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంపై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలంటూ బోరుగడ్డ అనిల్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరగగా.. బోరుగడ్డకు నేరచరిత్ర ఉందని, రౌడీ షీట్ కూడా ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు.రెండు కేసుల్లో ఇప్పటికే అతడిపై చార్జిషీట్ దాఖలైందని చెప్పారు. దీంతో హైకోర్టు జడ్జి తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అంటూ నిందితుడి తరపు లాయర్ ను ప్రశ్నించారు. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని, ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జడ్జి వ్యాఖ్యానించారు. బోరుగడ్డ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ ఐదేళ్లపాటు అరాచకంగా ప్రవర్తించాడని పోలీసులు ఆరోపించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలె అనుచ రుడినని చెప్పుకుంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడన్నారు. మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలతో అంటకాగుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ చీఫ్ చంద్రబాబు, ఇతర నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడని వివరించారు

## బావిలో పడి వృద్ధురాలు మృతి

**ఎచ్చెర్ల, జనవరి 2** కుశాలపురం గ్రామా నికి చెందిన పైడి వరహాలమ్మ(67) ఇంటికి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మ ృతిచెందింది. ఎస్ఐ వి.సందీప్ కుమార్ కథనం మేరకు.. వరహాలమ్మ ఒంటరిగానే ఓ ఇంట్లో నివాసం ఉంటుంది. బుధవారం రాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని, గురువారం ఉదయం గ్రామస్థులు బావిలో పడిన వరహాలమ్మను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వరహాలమ్మ మెడలో ఉన్న బంగారు తాడు కన్పించ లేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి.. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. వరహాలమ్మకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## పైడిభీమవరంలో లారీ క్లీనర్..

**రణస్థలం, జనవరి 2:** జాతీయరహదారి పైడిభీమవరంలో గల ఒక దాబా వద్ద గురువారం తెల్లవారు జామున జార?ండ్ రాష్ట్రానికి చెందిన లారీ క్లీనర్ జుబీరు అన్‌చారీ (23) గుండెపోటుతో




మ ృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు జంషెడ్‌పూర్ నుంచి బెంగళూరు వెళ్తున్న లారీలో క్లీనర్‌గా జుబీరు అన్‌చారీ పనిచేస్తున్నాడు. తెల్లవారి జామున పైడిభీమవరంలో ఒక దాబా వద్ద టీ తాగడానికి లారీని నిలుపుదల చేశారు. టీ తాగిన అనంతరం లారీ ఎక్కిన క్లీనర్ జుబీర్ అన్‌చారీ ఒక్కసారిగా కూలిపోయి అక్కడికక్కడే మ ృతిచెందాడు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# ఏపీ కేబినెట్ నిర్ణయాలు ఇవే..!

వెలగపూడిలోని సచివాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఇందులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, సీఎస్ విజయానంద్, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రి పడకలను 100కు పెంచాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వీటితో పాటు రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు, ఎస్ఐపీబీ అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు, చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై చర్చ జరుగుతోందని సమాచారం

## విజయవాడ బుక్ ఫెస్టివెల్‌లో పవన్ కల్యాణ్

తనకు తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందన్నారు. తాను ఎక్కడైనా కోటి రూపాయలు ఇచ్చేందుకు ఆలోచించను కానీ... పుస్తకం ఇవ్వాలంటే మాత్రం ఆలోచిస్తానన్నారు. ఎవరికైనా నా పుస్తకం ఇవ్వాలంటే సంపద మొత్తం ఇచ్చినట్లుగా ఉంటుందన్నారు. ఎవరైనా పుస్తకాలు అడిగితే కొనిస్తాను తప్ప తన వద్ద ఉన్న పుస్తకాలను మాత్రం ఇవ్వనని తెలిపారు. తనకు పుస్తక పఠనం అలవాటే లేకుంటే ఏమయ్యేవాడినో అన్నారు

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఏపీ జేఏసీ యూనియన్ నాయకులు

మంత్రిని కలిసిన వారిలో ఏపీ జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, పోలీసు అధికారులు, వీఆర్ఏ-వీఆర్వో యూనియన్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ యూనియన్, ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రితో వివిధ సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు.

## ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

## నిర్మల్‌లో బీజేపీకి షాక్...
## బీఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నేత

తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువాను కప్పుకున్నారు.

కేటీఆర్ ఆయనకు పార్టీ కండువాను కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డి మాట్లాడుతూ... నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామక ృషా?రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో దారుణం.. భర్తను హత్యచేసిన భార్య



బాపట్ల జిల్లాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. నడిరోడ్డుపై ఓ మహిళ తన భర్తను చంపేసింది.. మద్యానికి బానిసైన అమరేంద్ర భార్యతో తరచూ గొడవపడేవాడు. దీంతో విసిగిపోయిన భార్య అరుణ రోడ్డుపై అతన్ని తీవ్రంగా కొట్టి.. తాడును గొంతుకు బిగించి ప్రాణాలు తీసింది.

బాపట్ల జిల్లాలో పట్టపగలే దారుణ ఘటన జరిగింది. నడిరోడ్డు మీద భర్తను భార్య తీవ్రంగా కొట్టి ఉరేసి చంపిన ఘటన ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అమరేందర్ ,అరుణ కుటుంబం గత కొంతకాలంగా నిజాంపట్నం మండలం కొత్తపాలెంలో నివాసం ఉంటోంది.

## రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు.

రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర?యాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర?యించింది.

రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర?యించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది.

కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర?యం తీసుకోనున్నారు

# ఆకివీడు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణం రాజు...



**గుడ్ పోలీసింగ్ ఎంతో ముఖ్యం..**
**జనవరి 6వ తేదీన భీమవరంలో రతన్ టాటా కాంస్య విగ్రహం ఆవిష్కరణ, ఉండి జడ్పీ స్కూల్ అభివృద్ధి పనులు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ..**
**జనవరి 7న ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్..**
**..రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష?ం రాజు**

**ఆకివీడు: చీఫ్ బ్యూరో జనవరి 2,.పల్లె వెలుగు**
పోలీస్ సక్రమంగా ఉంటే ఒక ధైర్యం అని, గుడ్ పోలీసింగ్ ఎంతో అవసరమని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష?మరాజు స్పష్టం చేశారు.

గురువారం ఆకువీడు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష?ం రాజు చేతుల మీదుగా రిబన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డీఐజీ జి వి జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. అనంతరం ఆకివీడు, ఉండి, కాళ్ళ, పాలకోడేరు పోలీస్ స్టేషన్ సంబంధించి సుమారు కోటి రూపాయల వ్యయంతో సమకూర్చిన నాలుగు నూతన వాహనాలను ప్రారంభించారు. ఈ సందరరేగా రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష?ం రాజు మాట్లాడుతూ ప్రజలను పర్యవేక్షించాల్సిన పోలీస్ సక్రమంగా ఉంటే ధైర్యంగా ఉంటుందన్నారు. దీనికి గుడ్ పోలీసింగ్ చాలా ముఖ్యమన్నారు. ఆకువీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం అద్దె భవనంలో ఉండేదని, నేడు నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో త్వరలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నియోజకవర్గం మొత్తం సుమారు 800 నుండి ఒక వెయ్యి వరకు సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి మూడు పోలీస్ స్టేషన్లను సమాచారం అందుకునేలా అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. తద్వారా నేర నియంత్రణ చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఉండి నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు, స్నేహితులు అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పనితీరు మెరుగ్గా ఉండాలని లక్ష్యంతో నిధులు కొరత ఉన్న, అభివృద్ధికి ఆటంకం లేని విధంగా నిధులు సమీకరణ చేసి పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు సహకారంతో సుమారు ఒక కోటి రూపాయలు విలువ కలిగిన నాలుగు వాహనాలను ఆకివీడు, ఉండి, కాళ్ళ, పాలకోడేరు పోలీస్ స్టేషన్లకు సమకూర్చడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని, జిల్లాలో ఉన్న మిగతా వసతి గృహాలకు కూడా సుమారు 400 బెడ్స్ అవసరం ఉన్నాయని నా దృష్టికి వచ్చిందని, వాటిని కూడా ఒక వారం రోజుల్లోపుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భీమవరం సరిహద్దు ప్రారంభంలోని పెదఅమీరం కూడలిలో రతన్ టాటా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విగ్రహాన్ని జనవరి 6వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పెద్ద అమీరం పుంత రోడ్డుగా పిలవబడుతున్న రోడ్డుకు రతన్ టాటా మార్గుగా పంచాయతీ తీర్మానించడం జరిగిందని, జనవరి 6 నుండి రతన్ టాటా మార్గుగా పిలవ బడుతుందన్నారు. ఆ మార్గాన్ని మరింత విస్తృత పరిచేందుకు మంత్రి లోకేష్ చేతుల మీదుగా పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉండి జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పనుల కార్యక్రమంలో కూడా మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్



యాదవ్ చేతుల మీదుగా జనవరి 7న ప్రారంభించుకొనున్నట్లు ఉపసభాపతి తెలిపారు. ఇకనుండి డయాలసిస్ సేవలకు ఏలూరు, తాడేపల్లిగూడెం వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు. ఆకువీడు ఆసుపత్రి పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ను త్వరలో వేరొక ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని పార్కుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, మిత్రులు సహకారంతో పరిమళ వాటర్ స్కీం కు సంబంధించి పెదకాపవరం, చినకాపురం వద్ద పైపులైన్ల పనులను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఉండి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందరరేగా ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష?ంరాజు తెలిపారు.

ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పోలీస్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడం చాలా సంతోషించదగిన విషయం ఉన్నారు. ఇప్పటికే ఉండి పోలీస్ స్టేషన్ నూతన భవనంలోకి మార్చడం, నేడు ఆకివీడు పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం, త్వరలో కాళ్ల పోలీస్ స్టేషన్ కూడా మార్చుటకు సహాయ సహకారాలను శాసనసభ్యులు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాల విభజన అనంతరం పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ శాఖ మౌలిక వసతుల ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి బాధ్యతను శాసనసభ్యులు చూసుకుంటూ, పోలీస్ శాఖ బాగా పనిచేయాలని వారు కోరడం జరిగిందని తెలిపారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా శాంతి, భద్రతలను నియంత్రణలో ఉంచడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, భీమవరం డివిజన్ డిఎస్పి ఆర్.జి జై సూర్య, సబ్ ఇన్స్పెక్టర్లు హెచ్.నాగరాజు, జగదీశ్వరరావు, కరీముల్లా, ఎన్.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎంపీపీ, జడ్పిటిసిలు, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు. .

# కొండూరుకు కవితా పురస్కారం ప్రదానం






**తిరుపతి. జనవరి 02 .పల్లె వెలుగు** తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఐఎస్ఓ గుర్తింపు కలిగిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, హైదరాబాద్ వారు న్యూ ఇయర్ సందరరేగా నిర్వహించిన కవి సమ్మేళనంలో ఉత్తమ కవితా రచనతో ఆకట్టుకుని ఆయన ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించి అభినందనలతో నిర్వాహకులు పంపిన దృవపత్రాన్ని వెంకటేశ్వరరాజు అంతర్జాలం ద్వారా గురువారం అందుకున్నారు. ఈ సందరరేగా సహచర కవులు ఉపాధ్యాయులు కొండూరును అభినందించారు.

## గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు చక్కటి అవకాశం



**మహానంది జనవరి 2 పల్లె వెలుగు** – గ్రామసభలు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవడానికి దోహదం చేస్తాయని తిమ్మాపురం గ్రామం సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ

గ్రామల అభివృద్ధికి పరస్పరం సహకారంతో ప్రణాళికలు రూపొందించుకొని గ్రామం అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. ఏఎన్ఎం భార్గవి ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్ మోడల్స్ పై చర్చ**
**రెండు నగరాల్లో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం**

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 2 పల్లె వెలుగు** విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. మెట్రో ఎండి రామకృషా?రెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర?యించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు

**రెండు చోట్లా డబుల్ డెక్కర్:**

విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని



నిర?యించారు. కేంద్రంతో త్వరతిగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో పారిశుద్ధ చర్యలు ముమ్మరం

**మహానంది జనవరి 2 పల్లె వెలుగు** గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు తిమ్మాపురం గ్రామం సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించారు. ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు సహకరించి చెత్త చెదారాలు డ్రైనేజీ కాలువలలో వేయకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దేవి ప్రియ పాల్గొన్నారు.



## మంత్రులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక భేటీ

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి రెండు పల్లె వెలుగు** ఈ ఏడాది తల్లికి వందనం, రైతులకు 20 వేల ఆర్థిక సాయం, మత్స్యకారులకు 20 వేల ఆర్థిక సాయం అందించే విషయాలపై మంత్రులతో చర్చ ఈనెల 8న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి మోడీ రోడ్ షో విజయవంతం చేసేందుకు ఉప మంత్రివర్గం తో కమిటీ మంత్రివర్గ సమావేశం అనంతరం పాలన అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు కాసేపు ముచ్చటించారు కొత్త ఏడాదిలో అమలు చేయాల్సిన వివిధ పథకాలపై చర్చించారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలుతోపాటు రైతులకు మత్స్యకారులకు ఇచ్చే 20 వేల రూపాయలు ఆర్థిక సాయం పైన చర్చ జరిగింది రైతులకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయంతో పాటు 20 వేల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ సాయం కూడా కలిపి ఒకేసారి అంశంపై చర్చించారు వేట నిలిచిపోయిన సమయంలో మత్స్యకారులుకు అందించే 20వేల రూపాయల సాయం పైన చర్చించారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారు సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకి తీసుకెళ్లే బాధ్యత మంత్రులు తీసుకోవాలని ఈనెల 8న విశాఖపట్నంలో జరగనున్న ప్రధాని మోదీ రోడ్ షో విజయవంతం చేసేందుకు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ వేయాలని నిర?యించారు



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ10 వేలు జరిమానా

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి రెండో పల్లె వెలుగు** నంద్యాల జిల్లా అది రాజ్ సింగ్ ఉత్తర్వుల మేరకు ఆళ్లగడ్డ పట్టణ సిఐ చిరంజీవి మరియు ఎస్సై నగీన, జయప్ప లుపట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరూ రెస్పాండెంట్స్ 1. బండి చంద్రశేఖర్ నంద్యాల టౌన్2. గైబు వలి చింతకుంట గ్రామం అను వ్యక్తులను ఆళ్లగడ్డ మెజిస్ట్రేట్ ఈశ్వర వరప్రసాద్ ముందు హాజరు పరచగా ఒక్కొక్క రెస్పాండెంట్ కు 10 వేల రూపాయలు జరిమానా. విధిస్తూ తీర్పు వెల్లడించారని సీఐ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు

## పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి



**మహానంది జనవరి 2 పల్లె వెలుగు** :- పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎంపీపీ టిడిపి నాయకుడు బి.నాగభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామనికి చెందిన ఒంటెద్దు సావిత్రి, దూదేకుల దస్తగిరమ్మలకు నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భర్త మరణించిన నెలలోపే ఇరువురికి నూతన వితంతు పింఛన్లు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం పరిపాలనకు నిదర్శనమని అన్నారు. ఒక్కొక్కరికి ఎన్టీఆర్ భరోసా కింద రూ. 4000 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, వెలేరే అసిస్టెంట్ రఫీ, వెలుగు సీసీ కిషోర్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఈనెల 25 నుండి మార్చి 25 వరకు భూ రీసర్వే

**మహానంది జనవరి 2పల్లె వెలుగు** మహానంది మండలంలో ఈనెల 25వ తేదీ నుండి మార్చి నెల 25వ తేదీ వరకు రీ సర్వే నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మండలం లోని తమ్మడపల్లె గ్రామం రీ సర్వే కు ఎంపిక అయిందని తెలిపారు. తమ్మడపల్లె గ్రామంలో ఈనెల 4వ తేదీ నుండి 24వ తేదీ వరకు రికార్డులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. అనంతరం 25వ తేదీ నుండి రీ సర్వే ప్రారంభిస్తామన్నారు. రైతులు తమ పొలాలకు సంబంధించి రికార్డులను సంబంధిత అధికారులకు చూపించి వ్యవసాయ భూములు ఎక్కువ, తక్కువతో పాటు ఇతర సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. రీ సర్వేను అందరూ రైతులు ఉపయోగించుకొని, అధికారులకు సహకరించాలని సూచించారు. మహానంది మండలంలో తమ్మడపల్లె, బుక్కాపురం, గాజులపల్లె గ్రామాల్లో రీ సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం తమ్మడపల్లి గ్రామం రీ సర్వేకు ఎంపిక అయినట్లు తహసిల్దార్ తెలిపారు.

# రైతు సేవాకేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి.





**బేతంచెర్ల జనవరి 2( పల్లె వెలుగు**

బేతంచెర్ల మండలం లోని గొరుమానుకొండ గ్రామంనందున్న రైతు సేవాకేంద్రంను శుక్రవారం నాడు నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి,మురళీకృష?,డోన్ వ్యవసాయ సంచాలకులు అశోక్ వర్ధన్ రెడ్డి సందర్శించారని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు.గొరుమానుకొండ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వీరు మాట్లాడుతూ కంది పంట మద్దతు ధర, వ్యవసాయ శాఖ కార్యక్రమాలపై రైతులతో మాట్లాడారు. అనంతరం బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో,బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తోపాటు,మండలంలోని రైతు సేవాకేంద్రాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి రైతుకు,సేవా కేంద్రంలోని సిబ్బంది,వారి పనివేలల్లో,రైతులకు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.తర్వాత బేతంచెర్ల పట్టణంలోని రేణుకా మాత ఫర్టిలైజర్స్ షాపులో రికార్డ్సును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమాలలోబేతంచెర్ల మండల ఎఓ జి.కిరణ్ కుమార్ తోపాటు, గొరుమానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,అగ్రికల్చర్ అసిస్టెంట్స్, హార్ట్ కల్చర్ అసిస్టెంట్స్ ఎఈఓలు,ఎంపిఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం



**డాక్టర్ నాగప్రసాద్**

**కర్నూలు పల్లె వెలుగు** ....ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గార్గేయపురం పరిధిలోని పసుపులా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు "ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ( బేటి పడావో - బేటి బదావో), కిషోర బాలికల లో పోషకాహార ప్రాముఖ్యత అనే అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా %ణ×ూ% డాక్టర్ నాగప్రసాద్ మాట్లాడుతూ లింగ నిష్పత్తి నందు అసమతుల్యత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. అంతేకాకుండా సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే, స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయం లోనూ తక్కువకాదని తెలిపారు. అందుకే ఈనాడు అన్ని రంగాలలోను స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతనిద్దాం, చదవనిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం పసుపుల గ్రామం లో జరిగుచున్నసంచార వాహనం సేవల క్లినిక్ ను తనిఖీచేసి రికార్డు మరియు రిపోర్ట్స్ పరిశీలించారు.

డెమో శ్రీనివాసులు మాట్లాడుతూ కిషోర భాలికలలో పెరుగుదల త్వరితంగా ఉండునని కావున వారు ఐరన్ మరియు క్యాల్సియం అదికంగా ఉన్న



పాలు, ఆకుకూరలు, కూరగాయలు, గ్రుడ్డు మొదలైనవి విరివిగా తీసుకోవాలని, అంతేకాకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్ర వేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గార్గేయపురం వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ అనీద్ , డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత %మీానూ% నమ్రత ఆరోగ్య కార్యకర్త ఎలిజెబెత్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**మండల అభివృద్ధి అధికారి రఘునాథ్**

**కర్నూలు పల్లె వెలుగు** ......కర్నూలు రూరల్ మండలంలో ఈరోజు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మండల స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం కు 74 మంది ప్రధానోపాధ్యాయులు 74 మంది పాఠశాల ఎస్ఎంసి చైర్పర్సన్ హాజరైనారు కార్యక్రమం ఉద్దేశించి మండల అభివ ృద్ధి అధికారి రఘునాథ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్య కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది కర్నూలు మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్. హనుమంతరావు మాట్లాడుతూ పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని శుచి శుభ్రతతో కూడిన ఆహారం వడ్డించాలని అందుకు సంబంధించిన చర్యలను ప్రతి ప్రధానోపాధ్యాయుడు విధితో పాటించాలని తెలియజేశారు మండల విద్యాశాఖ అధికారి 2 వినోద్ కుమార్, రిసోర్స్ టీచర్స్ ఎస్ విజయమ్మ , కృషా?రెడ్డి, శ్రీనివాసులు,బాబురావు పాల్గొని ఎస్ఎంసి సభ్యులు,ఎస్ఎంసి కమిటీ, మరియు ఉపాధ్యాయులు పాఠశాల అభివ ృద్ధికి చేపట్టబడే కార్యక్రమాలను



తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త మరియు %జ=మీ% లు పాల్గొన్నారు.

# సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబీ బర్ధన్ వర్ధంతి



**.బేతంచెర్ల జనవరి 2 పల్లె వెలుగు**

స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కామ్రేడ్ ఏబీ. బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శిఎన్నా భార్గవ్ ఆధ్వర్యంలో,బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ ఏబీ బర్ధన్ సెప్టెంబరు 25 1924 న బ్రిటిష్ ఇండియాలోని, బెంగాల్ ప్రెసిడెన్సీకి చెందిన బరిసాల్ లో జన్మించారు.తన 15వ ఏట నుండి, కమ్యూనిస్టు భావాలను కలిగియుండి నాగపూర్ వెళ్ళారు. ఆయన 1940 లో నాగపూర్ విశ్వవిద్యాలయం లోని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ లో చేరారు. ఆ కాలంలో నిషేధింపబడిన భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) లో అదే సంవత్సరం చేరారు. నాగపూర్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ అధ్యక్షునిగా వ్యవహరించారు. ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను పొందారు. తర్వాత కార్మిక నేతగా పలు ఉద్యమాలు చేపట్టారు.ఆ సమయంలో 20 సార్లు అరెస్టయ్యారు.నాలుగేళ్లకుపైగా జైలు జీవితం గడిపారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి,1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్పూర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. సీపీఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీకి అధ్యక్షునిగానూ పనిచేశారు. 1969, 1980 సాధారణ ఎన్నికల్లో నాగ్పూర్ నుంచి లోక్సభకు పోటీచేశారు. 1990లో దేశ రాజకీయాల్లో ప్రవేశించి, సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. 1996లో యూపీఏ1 సంకీర? ప్రభుత్వంలో సీపీఐ చేరడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారు. అప్పటి వరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఇంద్రజిత్ గుప్త హోంమంత్రి కావడంతో, బర్ధన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 2012 మార్చి వరకూ ఆయన ఆ పదవిలోనే కొనసాగారు. ఆ తర్వాత పార్టీ శ్రేణులకు ఆయన తన విలువైన సూచనలిస్తూ వచ్చారు.కాంగ్రెస్,భాజపా యేతర పక్షాలను ఖథర్డ్ ఫ్రంట్గ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా క ృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి దస్తగిరి,పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్లక ృష?, సిపిఐ నాయకులు మధు రామయ్య, మధు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నా రు.



## కర్నూలు రేంజ్ డిఐజి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన...కర్నూల్ జిల్లా ఎస్పీ.



**కర్నూలు పల్లె వెలుగు** ......2025 నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైందవ శంఖారావానికి వందలాదిగా వేలాదిగా తరలి రావాలి. వైవి రామయ్య



**సిరివెళ్ల. పల్లె వెలుగు** విజయవాడలో ఈనెల ఐదో తారీకు జరిగే హైందవ శంఖారావానికి మహానంది కండ, సిరివెళ్ల ప్రఖండలోని అన్ని హిందూ క్షేత్ర పరివార కార్యకర్తలు మరియు హిందూ బంధువులందరూ ఈనెల ఐదో తారీకు జరగబోయే హైందవ శంఖారావానికి వందలాది వేలాదిగా తరాలి రావాలని నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు వైవిరామయ్య పిలుపునిచ్చారు. కాబట్టి ఈ ఒక్క హైందవ శంఖారావానికి హిందూ బంధువులందరూ కదలి రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కండ విభాగ్ నరసింహారెడ్డి, ప్రఖండ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ప్రఖండ కార్యదర్శి క ృషా?రెడ్డి, ప్రఖండసహ కార్యదర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, జిల్లా బజరంగ్దళ్ టోలి రాజశేఖర్ రెడ్డి, రామక ృషా?రెడ్డి మండల కన్వీనర్, జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు భజన భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో మొట్టమొదటిసారిగా విశ్వహిందూ పరిషత్ పేరుతో హైందవ శంఖారావం ఏర్పాటు చేయడం జరిగింది. కలియుగంలో సంఘటన శక్తిగా హిందువులంతా మారాలని దేవాలయాల పరిరక్షణ కోసం దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోసం ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరు కూడా జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.

## పెండేకల్ గ్రామం లో పొలంలోని బోర్ లో పైపులు దింపుతుండగా సంభవించిన పేలుడు

**ఆదోని ప్రతినిధి జనవరి 02. పల్లె వెలుగు** కర్నూల్ జిల్లా ఆదోని మండలం చిన్న పెండేకల్ గ్రామం లో పొలంలోని బోర్ లో పైపులు దింపుతుండగా సంభవించిన పేలుడు తో చంద్ర, పుష్పవతి, జైరామ్ ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే చుట్టుపక్కల పొలాల వారు వారిని చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్



**కర్నూలు పల్లె వెలుగు** ....నూతన సంవత్సర సందరాన్నీ పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కల్లూరు మండల సరసభ సమావేశం

**కర్నూలు పల్లె వెలుగు** ... నేడు కల్లూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము 03.01.2025 వ తేదీన మండల ప్రజా పరిషత్ కల్లూరు కార్యాలయము నందు నిర్వహించబడును. కావున జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సభ్యులందరు, మండల స్థాయి అధికారులు మరియు అందరు కూడా హాజరు కాగలరని తెలుపుచున్నాము.

# మెప్మా కార్యాలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి.



### మహిళా మార్ట్ లిఫ్ట్ మరమ్మత్తులు చేపట్టండి. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 2 పల్లె వెలుగు**

నగరంలోని మహిళలకు అండగా ఉన్న పట్టణ పేదరిక నిర్మూలన కేంద్రం (మెప్మా) లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో గల మెప్మా కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, క ృషా?పురం ఠాణా వద్ద గల మహిళా మార్ట్ ను గురువారం మధ్యాహ్నం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెప్మా కార్యాలయం వద్ద అపరిశుభ్రత, మహిళా మార్ట్ వద్ద లిఫ్ట్ మరమ్మత్తులు చేయకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా కార్యాలయం కు పెద్ద సంఖ్యలో మహిళలు వస్తుంటారని, వారికి మౌళిక వసతులు కల్పించాలని కోరారని అన్నారు. ఈ మేరకు తనిఖీ చేశామని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించామని అన్నారు. మహిళా మార్ట్ వద్ద లిఫ్ట్ మరమ్మత్తులకు గురి కావడంతో ప్రజలు ఇబ్బంది



పడ్డారని అన్నారు. ఈ లిఫ్ట్ ను పరిశీలించాలని, త్వరగా మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్, శ్రీనాథ్ రెడ్డి, సిఎంఎం క ృష?వేణి, తదితరులు ఉన్నారు.

## ఎస్ఐ-సురేష్ బాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్



**పాములపాడు జనవరి 02 పల్లె వెలుగు** -మండల కేంద్రమైన పాములపాడులోని, పోలీస్ స్టేషన్లో ఎస్సై- కే.సురేష్ బాబు కు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %డ% టిడిపి మండల నాయకుడు జి.హరిప్రసాద్ యాదవ్, కార్యకర్త జి.రాజు లు నూతన సంవత్సరం-2025 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎస్సై- కే.సురేష్ బాబు కు మిట్టకందాల మాజీ సర్పంచ్-జి.హరిప్రసాద్ యాదవ్ నూతన సంవత్సరం తీపి గుర్తులుగా పండ్లు, స్వీట్స్ ఇచ్చి, ఈ సంవత్సరం అందరూ బాగుండాలని, అందులో మనం ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ కోరుకున్నారు.

# ఎస్సీ ఉపకులాల వారీగా ప్రభుత్వ శాఖలు సమగ్రమైన వివరాలు ఇవ్వాలి






### ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా
### షెడ్యూల్డు కులాల ఉప వర్గీకరణ కు సంబంధించిన అంశంపై వ్యక్తులు,సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించిన ఏక సభ్య కమిషన్

**కర్నూలు, పల్లె వెలుగు** ......షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా ఆయా శాఖల వారీగా సమగ్రమైన వివరాలను ఇవ్వాలని ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు..

మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణ అంశానికి సంబంధించి ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా తొలుత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.. అనంతరం ఈ అంశంపై వ్యక్తులు, వివిధ సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందరరేగా ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఆగస్ట్ 1, 2024 న వెలువరించిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల ననుసరించి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పై విచారణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషనన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం లోని అన్ని పూర్వపు జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈ అంశంపై వ్యక్తులు, సంస్థల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు.

ఉప కులాల వారీగా ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సమగ్రమైన వివరాలను సేకరించి వాటి ఆధారంగా ఏక సభ్య కమిషన్ సిఫార్సులను చేయడం జరుగుతుందని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. ఉప కులాల వారీగా కీలకమైన రంగలైన ఉపాధి, విద్య కు సంబంధించిన ప్రాతినిధ్యంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య అంశాలకు సంబంధించిన వివరాలను అన్ని ప్రభుత్వ శాఖలు సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని తెలిపారు.. డేటా లో కచ్చితత్వం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు..చాలా జాగ్రత్త తో వివరాలను సేకరించాలని, అలాగే త్వరితగతిన పంపాలని సూచించారు..

జిల్లాలో స్వయం సహాయక సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఉపకులాల వారీగా వారి వివరాలు ఇవ్వాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు..అలాగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ది పొందిన వారి వివరాలను కూడా సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఆయా సంస్థలు,వ్యక్తుల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన ప్రొఫార్మా లో పూర్తి వివరాలతో పొందుపరచి పూర్తి స్థాయి విశ్లేషణతో పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల వారీగా పూర్తి స్థాయిలో సమగ్రంగా వివరాలను పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ కులాలకు సంబంధించిన గణాంకాలను కలెక్టర్ ఏక సభ్య కమిషన్ కి వివరించారు.

**వినతుల స్వీకరణ**

అనంతరం షెడ్యూల్డ్ కులాల్లోని ఉపకులాల వర్గీకరణ కు సంబంధించి వ్యక్తులు, వివిధ సంస్థల నుంచి వినతులను ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్వీకరించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తులసీ దేవి తదితరులు పాల్గొన్నారు..



## వైసిపి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరిక.





**పాములపాడు జనవరి 02 పల్లె వెలుగు** :-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామ టిడిపి నాయకులు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర.శివానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య ల సమక్షంలో, అల్లూరు టిడిపి కార్యాలయంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ- బోనాల నాగలక్ష్మమ్మ ,కాంగ్రెస్ పార్టీ నుంచి గూడెం మణిరాజు, ఇతర నాయకులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు

బోనాల భాస్కర్, నులక స్వామన్న, వాదం చిన్న శ్యామ్, మల్లెపోగు నాగరాజు, ఆర్.రామయ్య, ఎం.చిన్న, బిదుగు వెంకట రమణ, బోనాల రాజ్ కుమార్, మల్లెపోగు శరత్, గుండెపోగు నరేష్, గుండేపోగు సుదీర్, రాజు నాయక్, మద్దిలేటి, మద్దూరు గ్రామ నాయకుడు ప్రసాద్, తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీళ్ళందరికీ నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి నాయకులు డాక్టర్ టేకూరి నాగేశ్వరావు లు తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం డీసీ వైస్ ప్రెసిడెంట్- అల్రాడ్, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ-శివకుమార్, గాండ్ల భాస్కర్, గాండ్ల శేషి రెడ్డి, గాండ్ల రాజేష్, గాండ్ల ప్రసాద్,బోనపల్లె వినయ్, నులక చంద్ర, నులక యువరాజు, నులక నాగరాజు, చిన్నస్వామి, ఆచారి, నాగేశ్వరావు నాయక్, జనసేన శేషు, కుటుంబరావు గౌడ్, చిరంజీవి గౌడ్, అలి భాష, రత్నాకర్, ఎగ్గొని రాముడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రోడ్లుమరమ్మతుచేయాలి :సిపిఎం

**కొత్తపల్లి: జనవరి 2 పల్లె వెలుగు** మండలంలోని దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు కొత్తపల్లి మండలంలో ఆత్మకూరు నుండి సంగమేశ్వరం వెళ్లే రోడ్డులో వందలాదివాహనాలు తిరుగుతుంటాయి పండగలు కార్తీక మాసాలలో సంగమేశ్వరం కొలను భారతి దేవస్థానాలకు నిత్యం భక్తులు రాకపోకలు సాగిస్తున్నారు ఈ రోడ్డు బావాపురం దగ్గర నీళ్లు నిలబడి దెబ్బతినిపోయింది లింగాపురం గ్రామంలో ఎండాకాలం వానాకాలం అని తేడా లేకుండా రోడ్డుపైనే నీళ్లు నిలబడి బురద మయంగా మారుతుంది నందికుంట వద్ద రోడ్డుపైన కంకర తేలి మోటార్ సైకిల్ జారిపడుతున్నాయి అలాగే ఆత్మకూరు నుండి దుద్యాల కొత్త మాడుగుల కొక్కెరంచ వరకు అక్కడక్కడ గుంతలు ఏర్పడి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి మండలంలోని రోడ్లను ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ బాగు చేస్తామనిప్రకటిస్తున్నప్పటికీ కొత్తప ల్లి మండలంలో నీ రోడ్లను అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని వెంటనే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు



### మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వేంపేట గ్రామ టిడిపి నాయకులు

**పాములపాడు జనవరి 02 (పల్లె వెలుగు** :-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అల్లూరు టిడిపి కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం, జ్ఞాపికలు చేతికి అందించి, నూతన సంవత్సరం-2025 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం డీసీ వైస్ ప్రెసిడెంట్- అల్రాడ్, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ



ఎంపీటీసీ- శివకుమార్, గాండ్ల భాస్కర్, గాండ్ల శేషి రెడ్డి, గాండ్ల రాజేష్, గాండ్ల ప్రసాద్,బోనపల్లె వినయ్,మద్దూరు ప్రసాద్, నులక చంద్ర, నులక యువరాజు, నులక నాగరాజు, చిన్నస్వామి, ఆచారి, నాగేశ్వరావు నాయక్, జనసేన శేషు, కుటుంబరావు గౌడ్, చిరంజీవి గౌడ్, అలి భాష, రత్నాకర్, ఎగ్గొని రాముడు, ఎంపీటీసీ బోనాల.నాగలక్ష్మమ్మ,మరియు నాయకులు గూడెం మణిరాజు, బోనాల భాస్కర్, నులక స్వామన్న వాదం చిన్న శ్యామ్, మల్లెపోగు నాగరాజు, ఆర్.రామయ్య, ఎం.చిన్న, బిదుగు వెంకటరమణ, బోనాల రాజ్ కుమార్, మల్లెపోగు.శరత్ గుండెపోగు నరేష్, గుండెపోగు సుధీర్, రాజు నాయక్, మద్దిలేటి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**జూపాడుబంగ్లా జనవరి 2 పల్లె వెలుగు** సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. పోతులపాడు గ్రామంలో గురువారం రెవిన్యూ సదస్సు సర్పంచ్ పల్లె నిర్మలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా రెవెన్యూ సేవలు అందించడంతోపాటు ఇతర సమస్యలు పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాల పరిమితి లోపల అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పి గణపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రెండు దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, సర్వేర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, టిడిపి నాయకులు పల్లె శివానందరెడ్డి, రైతులు పాల్గొన్నారు






# కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు





## 3 వ రోజు కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 204 మంది ఎంపిక.

**కర్నూలు పల్లె వెలుగు** .......పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూూ% రెండవ బెటాలియన్ లో 3 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 283 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 224 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 165 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

**లాంగ్ జంప్ లో 196 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.**

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 3 వ రోజు 204 మంది అర్హత సాధించారు. ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# యుటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ



**వెలుగోడు జనవరి 02 పల్లె వెలుగు** : వెలుగోడు మండలం విద్యాశాఖాధికారి బ్రహ్మం నాయక్ చేతుల మీదుగా యుటిఎఫ్ క్యాలండర్, డైరీని మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు.

అదేవిధంగా కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వరో?త్సవ మహాసభల గోడపత్రికలను జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జాకిర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామక ృష?, ఆడిట్ కమిటీ సభ్యులు రఫి, కోశాధికారి సుబ్రమణ్యం, నాయకులు అబ్దుల్ అజీజ్, శ్రీనివాసచారి, రఫి, అహ్మద్ హుస్సేన్, శ్రీమతి రాజమ్మ, సభ్యులు రమణారెడ్డి, నటరాజరావు, పాపన్న శ్రీమతి రమాదేవి, శ్రీమతి ఆదిలక్ష్మి, కుమారి జ్యోతి ప్రియ, శ్రీమతి అన్నపూర?, శ్రీమతి శ్రీలేఖ పాల్గొన్నారు.

# గ్రామసభలతో సమస్యల పరిష్కారం



**ప్యాపిలి జనవరి 02పల్లె వెలుగు** గ్రామసభలతోనే సమస్యల పరిష్కారమని సర్పంచ్ చెవిటి లక్ష్మీదేవి , ఈఓ శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ప్యాపిలి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ ద ృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు . సకాలంలో ఇంటి , కొళాయి పన్నులు కట్టి గ్రామపంచాయతీ అభివ ృద్ధికి సహకరించాలని వారు ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటరమణ, ఆరోగ్య విద్యాబో దకుడు ఎల్ .రాఘవేంద్ర గౌడ్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 02. పల్లె వెలుగు** :నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాలలో ఎస్ఆర్కెడిసి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ సహకారంతో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ నిర్వహించిన 8.0 లో మండించడానికి ఎంపికైన నాలుగు జట్లకు ఉత్తమ అభినందనలు తెలియజేయబడ్డాయి. విద్యార్థులు మూడు రౌండ్ల ద్వారా వెళ్ళిన ఆచరణాత్మక మరియు అదుతేమైన ఆలోచనతో ముందుకు వచ్చారు. మరియు ఇగ్నైట్ 8.0 కోసం ఎంపికయ్యారు. నాలుగు జట్లు పాల్గొన్నాయి మరియు నాలుగు జట్లు ఎంపిక చేయబడ్డాయి. ఇది మనం సాధించిన గొప్ప మైలురాయి. ఎంపిక చేసిన నాలుగు ఆలోచనలు సిద్ధార్థ మరియు జట్టు ఆలోచన గడ్డి జట్టు సభ్యులు సిద్ధార్థ

పవన్ కళ్యాణ్, జేశ్వంత్, సుకన్య

శిరీష , సుమలత,ప్రదీప్ రాయల్,శివ కుమార్ బీసీఏ రెండో సంవత్సరం నుంచి బిబిఎ రెండవ సంవత్సరం నుండి మీతో యాప్ను అభివ ృద్ధి చేసిన న్యాసా పవన్ మరియు బ ృందం సుప్రజా మరియు బ ృందం బి కామ్ రెండవ సంవత్సరం నుండి వైద్య అత్యవసర పరిస్థితుల కోసం డ్రోన్ డెలివరీని రూపొందించారు

సుప్రజ,వసుధ,సుప్రియ,అజయ్,లోకేష్

బిసిఎ రెండవ సంవత్సరం నుండి తినదగిన మరియు పర్యావరణ అనుకూల కప్పుల ఆలోచనను రూపొందించిన రమ్య మరియు బ ృందం రమ్య, ప్రియాంక, శిరీష, శ్రావణి , సుమంజలి ఆలోచనలను రూపొందించడానికి కళాశాల యాజమాన్యం తమకు మద్దతు ఇచ్చిందని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులు ఎంపికైనందుకు సంతోషంగా ఉన్నారు.. డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి సర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్ఆర్కెడిసి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్లో పాల్గొనడానికి మొదటి సంవత్సరం విద్యార్థులు ముందుకు రావాలని ఆయన అన్నారు. సమస్యల నుండి ఆలోచనలు ఉత్పన్నమవుతాయని కూడా ఆయన అన్నారు. రామరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు మరియు జోమాటో వ్యవస్థాపకుడు వంటి పారిశ్రామికవేత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పంటల సాగులో మెలకువలు పాటించాలి.



**కొత్తపల్లి: జనవరి 2 పల్లె వెలుగు** రైతులు పంటలసాగులో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడి, తెగుళ్లను నివారించ వచ్చునని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కె. హేమలత అన్నారు. గురువారం మండలంలోని నందికుంట. గువ్వలకుంట్ల గ్రామాల నందు వ్యవసాయాధికారి మహేష్ అధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల శివారుల్లోని పంటపొలాలను సందర్శించి తెగుల్లనివారణపై తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మినుములో పల్లాకు తెగులు యాజమాన్య పద్ధతులు చేపట్టాలని సూచించారు. కంది వంటలో సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ నందు కంది పంట సాగుచేసిన రైతులు అందరూ సంబంధిత రైతు సేవా కేంద్రం నందు కందుల కొనుగోలు కొరకు ముందస్తుగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. అదేవిందా పీఎసీఎస్ సోసైటీ బ్యాంకు నందు ఖాతా కలిగిన రైతులు అందరూ గ్రామాలలోని రైతు సేవకేంద్రం. సచివాలయాల నందు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. మినుములో వచ్చే తెగులు గురించి వాటి యొక్క యాజమాన్య పద్ధతులను వివరించారు. విత్తన శుద్ధి ప్రతి రైతు చేసుకోవాలని సూచించారు. తెల్లదోమ నివారణపై, పల్లాకు తెగులును తట్టుకొనే రకాలను సాగుచేసుకోవాలని అన్నారు. పొలంలో అక్కడక్కడా జిగురు పసుపు రంగు రేకులు, అట్టలు ఉంచుకోవాలని సూచించారు. కందిలో వచ్చే ఎండుతెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివక ృష? నాయక్, జాహిద్, పశుసంవర్ధక సహాయకుడు శివనాయక్. రైతులు పాల్గొన్నార



# భూకబ్జా దారులను కట్టడి చేయడంలో విఫలం -సిపిఐ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 02. పల్లె వెలుగు** :వైయస్సార్ నగర్ లో నందమూరి నగర్ లో భూకబ్జా దారులను కట్టడి చేయడం లో ప్రభుత్వ పెద్దలు. మున్సిపల్ అధికారులు. విఫలం అయినారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక సమావేశంలో అన్నారు .అనంతరం మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలైన నందమూరి నగర్. వైయస్సార్ నగర్ లో. ఉన్న ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న ప్రభుత్వ పెద్దలు గాని. మున్సిపల్ కమిషనర్ గారు కానీ ఏ మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. నందమూరి నగర్ వైయస్సార్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ఇప్పటికీ అక్కడ ఖాళీ స్థలాలు ఉన్నవి ఆ స్థలాలను కంప చెట్ల తో అడవిని తలపించే విధంగా ఉన్నవి ఆ స్థలాల కోసం కబ్జాకోర్లు పోటీపడి ఒక ప్లాట్ మీద రెండు లేదా మూడు పట్టాలు పుట్టిస్తూ దౌర్జన్యాలకు పూనుకుంటున్నారు. గతంలో స్వర్గీయ భూమా నాగిరెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నందమూరి నగర్ లో పేదల కోసం ఇచ్చిన ఇంటి స్థలాలను ఎందుకు ఖాళీగా ఉన్నవి అని పరిశీలన చేసి కొన్ని ప్లాట్లను గుర్తించి పేదలకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వైయస్సార్ నగర్ లో ఎల్ పి నెంబరు. 3 . 4. మరియు ఎల్ పి నెంబర్. 2. బ్లాక్ ఎల్ పి నెంబర్ .1. ఎల్ పి నెంబర్ 5 ట్రైలర్ కాలనీ ఇలా అన్ని ఏరియాలలో ప్లాట్లు కబ్జాలకు గురి అవుతున్నవి ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మున్సిపల్ అధికారులు ఎందుకు ఇంతవరకు కాళీ స్థలాలు ఉన్నవి అని పరిశీలన చేసి ఆ ఖాళీ స్థలాలకు ఎవరు యజమానులుగా లేరు అని తెలిసిన యెడల పట్టణంలో అనేకమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారు వారికి ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీగా తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి భాష మబ్బులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# లేట్ గా ఐనా లేటెస్ట్ గా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న ఎంపీపీ ఎంపీడీఓ స్టాఫ్.



**బేతంచెర్ల జనవరి 2 పల్లె వెలుగు** 2025 నూతన సంవత్సరం సందరరేగా బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో ఫజల్ రెహమాన్ ఆధ్వర్యంలో, 2025 నూతన సంవత్సర వేడుకలను,బుధవారం నాడు ఎంపీడీఓ కార్యాలయం నందు స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఆందరూ కలిసి కేక్ కట్ చేసి 2025 నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు.



2025 జనవరి ఒకటో తారీకున ప్రముఖ రాజకీయ నాయకులను, ప్రముఖ ఉన్నత అధికారుల దగ్గరకువెళ్లి,నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనడం జరిగినందువల్ల, జనవరి రెండవ తేదీ గురువారం నాడు సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులందరూ కలిసి నూతన సంవత్సర వేడుకలను గురువారం ( 2 వతేది )నాడు జరుపుకున్నారు. సంతోషంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. ఆనందోత్సవంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ ఛాలెంజ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ లెవల్‌కి శాంతిరామ్ విద్యార్థులు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 02 . పల్లె వెలుగు** :విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ ఛాలెంజ్ అనేది అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దార్శనికతకు సహకరించడానికి యువ భారతీయులను శక్తివంతం చేసే లక్ష్యంతో ఆలోచనల యొక్క డైనమిక్ మార్పిడి కోసం యువత, ఆలోచనా నాయకులు మరియు నిర?యాధికారులను తీసుకువచ్చే వేదిక. ఈ పోటీ అక్టోబర్‌లో ప్రారంభమైంది, ఇక్కడ దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు మొదటి స్థాయిలో పాల్గొన్నారు. ప్రతిష్టాత్మకమైన విక్సిట్ భారత్ యంగ్ లీడర్స్ ఛాలెంజ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ లెవల్‌కి, శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన డేటా సైన్స్ డిపార్ట్‌మెంట్ నుండి ఇద్దరు విద్యార్థులు అమీర్ హుస్సేన్ రెండవ సంవత్సరం మరియు హిమ బిందు సంవత్సరం, ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం తెలియజేసారు . 2025 జనవరి 11 మరియు 12 తేదీల్లో భారత్ మండప న్యూ ఢిల్లీ లో విద్యార్థులు నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 లో పాల్గొంటారు. వారు వారి దూరదృష్టితో కూడిన ఆలోచనలను జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ గౌరవప్రదమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ ముందు, ప్రదర్శిస్తారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్: విక్షిత్ భారత్ విజన్ పిచ్ డెక్ 31 డిసెంబర్ 2024న నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించబడింది, ఇక్కడ శాంతిరామ్ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టాప్ 25 మంది పోటీదారులలో అగ్రగామిగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ఈ రకమైన పోటీలు విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని పునరుద్ధరిస్తాయని, దేశాభివృద్ధికి దోహదపడేలా వారిని శక్తివంతం చేస్తాయని అన్నారు.డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ పి. లావణ్య, మార్గదర్శకత్వం వహించి, విద్యార్థులను విజయం వైపు నడిపించినందుకు ఆయన అభినందించారు. ఆమె కృషి మరియు సమన్వయం ఈ విజయాన్ని సాధించేలా చేసింది. విభాగాధిపతి శ్రీమతి రమాదేవి విద్యార్థులను అభినందించారు మరియు విక్షిత్ భారత్ దార్శనికతలో బాధ్యతాయుతంగా భాగమైనందుకు గర్వపడు తున్నారు. భారత ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఇలాంటి కార్యక్రమాలన్నింటిలో విద్యార్థులు పాల్గొంటున్నారని ఆమె అన్నారు.

# రెవెన్యూ సదస్సులు రైతులకు గొప్ప వరం

## తహసీల్దార్ భారతి




**ప్యాపిలి జనవరి 02 పల్లె వెలుగు** గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని తహసీల్దార్ భారతి పేర్కొన్నారు. మండల పరిధిలోని నేరేడుచర్ల గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు రైతాంగ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సు లను తీసుకొచ్చిందని తెలిపారు, రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. పాస్‌పుస్తకంలో పేరు మార్పులు, ఆన్‌లైన్ సమస్యలు, పొలాల్లో రహదారి సమస్యలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకో వచ్చన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ అనిల్, టీడీపి నాయకుడు లాల్ రెడ్డి, ఆర్ఐ సుజాత బాయి, వీఆర్వో సోమశేఖర్, సర్వేర్లు, కార్యదర్శి శకుంతల, ఫారెస్ట్ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

## వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం
## అడవిలోని మరికొంత మంది కోసం టాస్క్ ఫోర్సు తీవ్రంగా గాలింపులు




**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 2 పల్లె వెలుగు** తిరుపతి జిల్లా శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్ ల మార్గనిర్దేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి. విషు?వర్దన్ కుమార్ టీమ్ బుధవారం చంద్రగిరి మండలం, బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకునే సరికి ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే సరికి ఒక వ్యక్తి దుంగను పడేసి పారిపోగా, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడ మూడు దుంగలను సేకరించి, అరెస్టు చేసిన ఇద్దరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వీరిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో మరికొంత మంది స్మగ్లర్లు నిషేదిత అటవీ ప్రాంతంలో ఉన్నట్లు తెలియడంతో వారి కోసం టాస్క్ ఫోర్సు సిబ్బంది తీవ్ర గాలింపులు చేపట్టారు.

# పకృతి వ్యవసాయంతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం




**జూపాడుబంగ్లా డిసెంబర్ 2 పల్లె వెలుగు** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో పకృతి వ్యవసాయ పద్ధతిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఉండొచ్చని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారా పండిన నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల విటమిన్స్, మిటమిల్స్ అధికముగా పొందే అవకాశం ఉంటుందన్నారు. అనారోగ్యం దరిచేరకుండా ఉంటుంది, రసాయనిక ఎరువులు లేని కలుషిత రహిత ఆహారం తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం సమాజానికే శ్రేయస్కరం. రైతులకు అధిక దిగుబడి మరియు ఆదాయం ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. కూరగాయల సాగుతో ప్రతిరోజు ఆదాయం వస్తుందని ఇంటిల్లిపాదికి ఏడాదంతా పని దొరుకుతుందని అన్నారు. కూరగాయల పంటలకు తెగుళ్లు కూడా తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాముడు అనే రైతును ఐ సి ఆర్ పి డబ్ల్యు, పి. పార్వతి, జయమ్మ, వెంకట శేషమ్మ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.




## వన్ -ఆర్ తూమును పరిశీలించిన ఎమ్మెల్యే



**వెలుగోడు జనవరి 02 పల్లె వెలుగు** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అంతరాగేమైన 1-ఆర్ తూమును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలుగంగ అధికారులు ఇ ఇ శంకర్ రెడ్డి, డిఇ రమేష్ తో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వెలుగోడు - ఆత్మకూరు ప్రధాన రహదారిలో ఉన్న పిల్లకాలువ సమీపంలోని 1-ఆర్ తూము గేటు వద్ద కొద్ది పాటి రాడ్లు విరిగిపోయిన విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. అందులో భాగంగానే నేడు ఇక్కడికి రావడం జరిగింది అని తెలిపారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసి కొద్దిపాటి గేటు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బన్నూరు రమణారెడ్డి మద్దెల శంకర్ రెడ్డి మోమిన్ రసూల్, అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్ రెడ్డి, సూర్య నారాయణ ఎల్లాల కృషు?డు రాజశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ రంజాన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నిష్పక్షపాతంగా ఏ బి సి డి వర్గీకరణ చేయాలి

## దండు వీరయ్య మాదిగ

**కర్నూలు పల్లె వెలుగు** ... రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ షెడ్యూల్ కులాల వర్గీకరణ తొందర్లోనే చేయాలని ఈరోజు కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలోని సునైనా ఏపీ ఎంఆర్పి రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ

కులాల జాబితాలో ఉన్న రిజర్వేషనకులాల గణాంకాల ఆధారంగా 59 కులాలకు విద్యా ఉద్యోగ వివరాలు అన్ని ప్రభుత్వ శాఖలు మరియు విద్యాసంస్థలు నుంచి వివరాలు సేకరణ చేసి అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి ఏబిసిడి గ్రూపులుగా విభజన చేయడం జరిగింది,వాటి ఆధారంగా రాష్ట్రపతి గవర్నర్ ఆదేశాల మేరకు 31/5/2000 సంవత్సరం షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అమలు కొచ్చింది,వర్గీకరణ అమలవుతుండగా షెడ్యూల్ కులాల్లోని మాల సామాజిక వర్గాలు సుప్రీంకోర్టుకు పోవడం వల్ల మూడున్నర సంవత్సరాలుగ అమలవుతున్న వర్గీకరణ 5/11/2004 తేదీన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తీర్పు ఇవ్వటంతో వర్గీకరణ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం జరిగింది,ఆనాటి నుండి ఈనాటి వరకు తమ కులాలు విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోయి వెనుకబాటుకు గురి అయినారు, 1/8/2024 తేదీన భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు రావడంతో తమ బిడ్డలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు పొందగలుగుతామని1000 కన్నులతో ఎదురు చూస్తున్నమాకు నమ్మకం కలిగింది,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నియమించబడిన రాజీవ్ రంజని మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ కి నంద్యాల జిల్లా తరఫున 2025 వచ్చే విద్యా సంవత్సరంలోగా కులగణంకాల సేకరణ పూర్తిచేసి జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని అలాగే

బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయకపోవడంతో ప్రాథమిక పాఠశాల నుంచి ఇచ్చిన రికార్డ్ సీటు ఆధారం చేసుకుని తాసిల్దార్ మరియు ఆర్డీవోలు కుల ధ్రువీకరణ పత్రాలు వారి ఇష్ట రాజ్యాంగ చేసినారు, గత నాలుగు దశాబ్దాలుగా కుల ధ్రువీకరణ పత్రాలు అడ్డంపెట్టుకుని ఎస్సీ కులాల వారి విద్యఉద్యోగఅవకాశాలుపొందుతున్నారు వీటి అరికట్టేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి రేమండ్ పీటర్ గారు 10/12/2013 లో అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన అమలుకు నోచుకోలేదు వారిపైన ప్రభుత్వం ఇప్పటికి ఎలాంటి విచారణ జరిపించడం లేదు బోగస్ కులాలపై ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయటానికి ఏకసభ్య కమిషన్ వారు ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీ ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి

జి సి శర్మ కమిషన్ నివేదిక ను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో షెడ్యూలు కులాల జాబితాలో 59 కులాలు ఉండగా కొన్ని కులాలకు ఎస్సి హెూదా కల్పిస్తూ ప్రభుత్వాలు జీవోలు జారీ చేసినారు, ఈ విషయం పై జే సీ శర్మ కమిషన్ షెడ్యూల్ కులాల స్థితిగతులపై అధ్యయనం చేసి అసమానతలు లేని కులాలు రిజర్వేషన్లు పొందుతున్నారని వాటిని ఎస్సి జాబితా నుండి తొలగించాలని17/6/2020 తేదీన ప్రభుత్వానికి నివేదిక సమర్పించినది, జెసి శర్మ కమిషన్ నివేదిక ను రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ పరిగణలోనికి తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ శాసన అధ్యక్షులు శ్రీ దండు వీరయ్య మాదిగ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సుభాకర్ మాదిగ, బైరాపురం రాజు మాదిగ, ఆంజనేయ, కోటేష్ ,ప్రతాప్, పూలరాజు,సూరిబాబు, సోల్మన్, విహారు,రాజశేఖర్, మహిళ నాయకురాల్లో సుజాత, అయ్యమ్మ, రాధమ్మ, సుంకులమ్మ తదితర ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూల్ ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొనడం జరిగినది.



# రాయితీలకు ఈ-పంటనే ప్రామాణికం...

**వెలుగోడు జనవరి 02 పల్లె వెలుగు** వెలుగోడు మండలం వేల్పనూరు రేగడగూడూరు రైతు సేవా కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు పండించే పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హులవుతారని అన్నారు.ఏకపంట కాకుండా బహుళ పంటలు వేసుకోవడం వలన రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయని ఏవో తెలిపారు. మినుము పంటలో పల్లాకు తెగులు ఉదృతి ఉన్నచోట సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వరి పంట సాగులో సూడోమోనస్ బయోఫస్టిసైడ్ పిచికారి చేసుకోవడం వలన నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్లు 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చునని అన్నారు. నార కొసలు తుంచి నాటుకోవడం వలన కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకో వచ్చునని, అంతే కాకుండా పిలకలు అధికంగా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి గ్రామ వ్యవసాయ సహాయకులు మహేంద్ర స్వర?లత లక్ష్మీ ప్రసన్న పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలి..!







## మోరగుడి సభలో కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 2 : పల్లె వెలుగు**

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.. అని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.

ఆకాంక్ష జిల్లా, బ్లాకుల అభివ ృద్ధి పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్.. గురువారం సాయంత్రం జమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్.ఆర్. ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందరరేగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన, మహిళా అభివ ృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని.. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనకు క ృషి చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో క ృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు.

ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణ కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆ విధంగా జిల్లా నుండి అత్యంత నాణ్యతా ప్రమాణాలను.. కలిగిన వందలాది రకాల ఉత్పత్తులను రూపొందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామీణ మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా.. ప్రోత్సహిస్తున్నామన్నారు. అపుడే గ్రామీణాభివ ృద్ధి, మహిళా సాధికారత రెండూ ఫలిస్తాయన్నారు.

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల ద్వారా.. ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే.. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్నో మహిళా సంఘాలు వివిధ రకాలుగా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో జమ్మలమడుగు మండలం వంద శాతం పురోగతిని సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించడంలో జమ్మలమడుగు ముందంజలో వుందన్నారు. ఆకాంక్ష బ్లాకులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని మోరగుడి పొదుపు సంఘాలు ముందపుగులో ఉన్నాయన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక పారిశ్రామిక, ఉపాధికి ఊతమిచ్చే వనరుగా అభివ ృద్ధి చెందుతోందన్నారు. అందుకు తగ్గట్లుగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

అనంతరం.. మోరగుడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో.. ఎస్బీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ కిచెన్ నిర్మాణం కోసం సీల ఫలకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ముందుగా కేంద్రమంత్రి మహిళా సంఘాల సభ్యులు వారు నిర్వహిస్తున్న స్వయం ఉపాధి యూనిట్ల స్టాళ్లను పరిశీలించి.. మహిళలతో మాట్లాడారు. ఆనంతరం పలువురు మహిళలు వారి మనోగతాన్ని వెళ్లబుచ్చారు.

ఈ కార్యక్రమంలో పీఎస్ పంకజ్ దీక్షిత్, పీఐబీ డైరెక్టర్ నంద కిషోర్ రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ, డీఆర్డీఏ, డ్వామా పిడీలు ఆనంద్ నాయక్, అదిశేషారెడ్డి లతో పాటు మహిళా సంఘాల సభ్యులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ బంధువులారా కదలిరండి హైందవ శంఖారావానికి



**దొర్నిపాడు జనవరి 2 పల్లె వెలుగు** దొర్నిపాడుమండలంలోని ఆయాగ్రామాల్లో ఉన్న హిందూ బంధువులందరూ ఈనెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ భారీ బహిరంగ శంఖారావసభకు తరలిరావాలని మండల హైందవ శంఖారావ కమిటీ సభ్యులు దోరనాల శ్రీధర్శర్మ పిలుపునిచ్చారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలి దేవాలయాలనిండా పూజా ప్రసాద కైకరియసేవలు అన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా చూడాలి దీని ఉల్లంఘనకు పాల్పడితే దోషులను కఠినంగా శిక్షించాలి ,దేవాలయాల విధి విధానాలను అమలు చేయాలి అనే వాటిపై విజయవాడలో ఈనెల 5వ తేదీన నిర్వహించే హైందవ శంఖారావ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు శంఖారావ సభకు వచ్చే హిందూ బంధువులందరూ డబ్బులు చెల్లించి దొర్నిపాడు లో ఏర్పాటుచేసిన వాహనాల ద్వారా తరలి వెళ్లాలని ఆయన కోరారు శంకరయ్య సభకు సంబంధించిన కరపత్రం ఇంటింటా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు

## డిఐజి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నంద్యాల జిల్లా ఎస్పీ.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 02 . పల్లె వెలుగు** :2025 నూతన సంవత్సరం సందరరేగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఉన్నారు.



## మేరీనా బీచ్ లో గల్లంతు అయిన సాయి సంతోష్ రెడ్డి మృతదేహాన్ని గుర్తించి, అప్పగించండి.

### తమిళనాడు ముఖ్యమంత్రికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లేఖ

**నంద్యాల ప్రతినిధి. జనవరి 02 . పల్లె వెలుగు** ):తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్ లో గల్లంతు అయిన సాయి సంతోష్ రెడ్డి మ ృత దేహాన్ని గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించే చర్యలు వేగవంతం చేసి సహాయం చేయాలని కోరుతూ గురువారం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉత్తరం వ్రాచారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బరువెక్కిన హ ృదయంతో, ప్రగాఢమైన వేదనతో, ఒక కుటుంబాన్ని ఊహకందని బాధను మిగిల్చిన సంఘటన గురించి మీకు వ్రాస్తున్నాను సార్, సాయి సంతోష్ రెడ్డి, బిఈ మొదటి సంవత్సరం చదువుతున్న 18 ఏళ్ల విద్యార్థి. సవిత యూనివర్శిటీలో చదువుకున్నారు. నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్రం లొకేషన్‌ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ నీటిలో విషాదకరంగా మునిగిపోయారు.మ ృతదేహాన్ని గుర్తించేందుకు సిటీ పోలీసులు (డి6 అన్నా స్క్వేర్ పోలీస్ స్టేషన్) ఎడతెగని ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. పోలీసులు తమ సామర్థ్యాల మేరకు వెళ్లారు, నేవీ మరియు కోస్ట్ గార్డ్ కూడా పాల్గొన్నారు. అయినప్పటికీ, మ ృత దేహం కనుగొనలేదు వారి కుటుంబ శోకం భరించలేనిదగా ఉంది.సాయి సంతోష్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని నందివర్గం గ్రామానికి చెందినవారు, ఇది నా నియోజకవర్గం. అతని తల్లిదండ్రులు నా నియోజకవర్గం సభ్యులు, నేను వారిని ఎంతో గౌరవిస్తాను. వారి ఊహాతీతమైన నష్టం, వారి కుమారుడి విషాద మరణం భరించలేనిది. వారి కుటుంబాన్ని మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని తీవ్రంగా కదిలించింది.ఈ విషయంలో, మ ృతదేహాన్ని వెలికితీసేందుకు తక్షణమే ముమ్మరంగా చర్యలు తీసుకునేలా పోలీసులు, నేవీని ఆదేశించాలని మీ దయతో నేను హ ృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. రెండు రోజులు కావస్తుంది ఇంకా మ ృతదేహాన్ని కనుగొనలేదు, వెంటనే మ ృతదేహాన్ని గుర్తించి తక్షణమే అతని తల్లిదండ్రులకు అప్పగించాలని మిమ్మల్ని కోరుతన్నాం అని ఆమె లేఖ ద్వారా కోరారు.సాయి సంతోష్ రెడ్డి తండ్రి %ా%. వెంగళ రెడ్డి సంప్రదింపు వివరాలు ఏవైనా సహాయం లేదా సమన్వయం కోసం వెంగళ రెడ్డి



**నందివర్గం గ్రామం , నంద్యాల డిస్ట్రిక్ట్ కాంటాక్ట్ నెం: 98490 96900 కు సహకరించగలరు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.**

## భూ రికార్డుల సమూల మార్పునకు శ్రీకారం...




**వెలుగోడు జనవరి 02 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ రికార్డుల విషయంలో సమూల మార్పునకు శ్రీకారం చుట్టింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం-రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా వేల్పనూరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రయత్నం వల్ల జరిగే మార్పులేంటి, సర్వే నిర్వహించిన చోట ఏం జరుగుతోంది, కొత్త విధానం ద్వారా కలిగే ప్రయోజనాలేమిటి? అనే విషయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఉపేంద్ర, డీటీ చంద్రశేఖర్,రెవెన్యూ,సర్వే శాఖ సిబ్బంది,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**కర్నూలు పల్లె వెలుగు** . నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరపాలక అధికారులు, సిబ్బంది, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కమిషనర్ నివాసంలో అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ కేక్ కట్ చేశారు. మేనేజర్ చిన్నరాముడు, ఎంహెచ్ఓ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ ఇశ్రాయేలు, సూపరింటెండెంట్లు రామక్రిష?, వాజీద్, ఆర్ఐలు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు... ఎస్సై



**జూపాడుబంగ్లా జనవరి 2 పల్లె వెలుగు** మండల పరిధిలోని తుడిచెర్ల గ్రామానికి చెందిన నల్లబోతులసాంబశివుడు( 27) అనే వ్యక్తి మిస్ అయ్యాడని అతను ఆచూకీ కనపడితేతమకుతెలపాలని జూపాడు బంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు .నల్లబోతుల పుల్లయ్యకు చెందిన ట్రాక్టర్ వరిమడి పొలంలో పనిచేస్తే బురద అవుతుందని, తనకు ఇష్టం లేకున్నా వరిమడి పొలానికి వాడుతున్నారని సాంబశివుడు ఇంటికి రాకపోవడంతో 31 తేదీన సాయంత్రం 7 గంటలకు సోదరుడు నల్లబోతుల విజేయుడు ఫోన్ చేయగా కనకయ్యకొట్టాల గ్రామంలో ఉన్నాను అని చెప్పగా, ఫిర్యాది, అతని సోదరుడు , తండ్రి అక్కడికి వెళ్ళి సాంబశివుడును పిలుచుకొని వస్తుండగా, తాను వారితో పాటు వెనకాలే వస్తానని చెప్పి, చీకట్లో కనబడకుండా పారిపోయి ఇంతవరకు ఇంటికి రాలేదని, అతని కోసం చుట్టుపక్కల ఎంత వెతికినా సాంబశివుడు ఆచూకీ దొరకలేదని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మి నారాయణ తెలిపారు

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959